క్లుప్తంగా

కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా అశోక్


నూతన కమిటీ సభ్యులు

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో గురువారం కల్లుగీత కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారగోని అశోక్, ఉపాధ్యక్షుడు గోద లక్మయ్య, కార్యదర్శి కాసుల పరమేష్, కమిటీ సభ్యులుగా నారగోని పాండు, నారగోని వెంకటేశం, మల్లయ్య, నోముల శంకరయ్య, బుర్ర కమ్మ , దంతూరి జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలను స్థానిక సర్పంచ్ చేగూరి భిక్షపతి, ఎన్నికల అధికారి శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించారు.

'దివీస్' సేవలు అభినందనీయం


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సునీత

చౌటుప్పల్ : విద్యాభివృద్ధికి దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్.లింగోటం సర్పంచ్ ఆకుల సునీతాశ్రీకాంత్ అన్నారు. గురువారం గ్రామంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో స్కూల్‌బ్యాగులు, షూ, పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యుడు జయంత్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

తొలిమెట్టును సక్రమంగా అమలు చేయాలి


పాఠశాల రికార్డులను పరిశీలిస్తున్న సీఎంఓ పెసరు లింగారెడ్డి

ఆలేరురూరల్ : తొలిమెట్టును సక్రమంగా అమలు చేయాలని జిల్లా సీఎంఓ పెసరు లింగారెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు శేఖర్, సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి


మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

ఆలేరురూరల్ : అర్హులైన పేదలకు రేషన్ కార్డులను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.600 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనకయ్య, శ్రీనివాస్, కిష్టయ్య, పేరపు రాములు, ప్రవీణ్, స్వామి, జానమ్మ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ


ప్రింటర్‌ను బహూకరిస్తున్న యువకులు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ఉన్నత పాఠశాలకు స్థానిక యువకులు గురువారం ప్రింటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రద్యుమ్నాచారి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రాజన్‌బాబు, భద్రయ్య, సైదులు, దుఖేందర్, యాదయ్య, నాగరాజు, నరేష్, విష్ణు, మధు, రాజ్‌కుమార్, జయప్రకాష్, ప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎనగండి తండాలోని గ్రామ పంచాయతీ బోరుమోటార్లు అమ్ముకున్న వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామానికి చెందిన పలువురు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరంటోతు నీలునాయక్, చందానాయక్, పానుగోతు లచ్చు నాయక్, తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


వలిగొండ : గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి


ఆలేరురూరల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్, అడిషనల్ కలెక్టర్

వలిగొండ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాతాళ్లగూడెం, సంగం, వర్కట్ పెల్లి, మాందాపురం, దాసిరెడ్డిగూడెం, అక్కంపెల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాతాళ్లగూడెంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి సంక్షేమ పథకాలు అందిచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, రామన్నపేట సీఐ మోతీరాం, ఎంపీపీ నూతి రమేశ్ , జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నర్సింహ, సర్పంచులు కీసరి రామ్ రెడ్డి, ఉలిపే మల్లేశం, ఎంపీటీసీ మోటే నర్సింహ, తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, గీతా రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆలేరు మున్సిపాలిటీ 2వ వార్డు సాయిగుడెం, మందనపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పాండరీ, ఎంపీపీ అశోక్, వైస్ ఎంపీపీ లావణ్య అశోక్, పద్మ, ఉట్కూరి సురేష్, అనీత, అజయ్, లోకేష్, జహంగీర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సాయిగూడెంలో..

ఆలేరు మున్సిపాలిటీ 2వ వార్డు సాయిగూడెంలో అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తమ వార్డును అభివృద్ధి చేయడం లేదని ఆరోపిస్తూ ప్రజా పాలన కార్యక్రమ ప్రారంభానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ శంకరయ్యను వార్డు సభ్యులు, మహిళలు నిలదీశారు.

మోటకొండూర్: ప్రజల వద్దకే పాలన తీసుకు రావడం ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని దిలావర్‌పూర్, కాటేపల్లి గ్రామాల్లో ఆయన గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీసీఓ శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరాస్వామి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నా రు. జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కాటేపల్లి గ్రా మంలోని ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు.

తుర్కపల్లి: ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బబ్లు నాయక్ తండాలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ ఉమాదేవి, రాజయ్య, నరసింహులు, రాములు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందజేస్తాం

రామన్నపేట : అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని నిధానపల్లి, బోగారం, బాచుప్పల, సూరారం గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. నిధానపల్లి గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజాసంపదను లూటీచేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, పోలబోయిన అండాలు ఎంపీటీసీలు గోగు పద్మ, ఎండీ రెహాన్, మదూరి జ్యోతి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ గాదె జలేందర్


రామన్నపేట : గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రెడ్డి, అంజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బుచ్చిబాబు, ఉప సర్పంచ్‌లు లక్ష్మన్, టి. విష్ణుయాదవ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ప్రజా పాలన

భువనగిరి : పకడ్బందీగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్డీఓ అమరేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని 23వ వార్డు పరిధిలో ఇందిరానగర్‌లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని డీసీపీ రాజేష్ చ ంద్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్ పడిగెల ప్రదీప్,కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్, ఈరపాక నర్సింహ, బర్రె జహంగీర్, ప్రదీప్ పాల్గొన్నారు. 13వ వార్డులో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కమిషనర్ నాగిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కవిత నర్సింహ చారి పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని ప్రగతి నగర్‌లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహ చారి, వెంకటేశం పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని కేసారం, రామచంద్రాపురం, పెంచికల పహాడ్, బాలంపల్లి గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ దేవి, ఎంపీటీసీ పాశం శివానంద్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు: మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడి, కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, మలిపెద్ది రజిత, ఎర్రవెల్లి మల్లమ్మయాదయ్య, కారుపోతుల శిరీష పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు మాన్యానాయక్ పలు వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు.

బీబీనగర్ : మండలంలోని మహాదేవ్‌పురం, జమీలాపేట, యర్రబెల్లితండా, అన్నంపట్ల గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏసీపీ వెంకటరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీవాణి, మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, ఎంపీఓ స్వాతి, ఆర్‌ఐ వెంకటరెడ్డి, సర్పంచ్ వసుమతి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం, కొతులాపురం, అల్లందేవిచెర్వు, మహ్మదాబాద్ గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి,


మోత్కూరు : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సావిత్రి

ప్రత్యేకాధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యనాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, ఏసీపీ మొగులయ్య, ఏపీఎం నర్సింహ్మారావు, ఏపీవో యాదయ్య, ఎస్ఐ రాఘవేంద్ర, సర్పంచ్‌లు మన్నే పుష్పలత, సత్తయ్య, యాదయ్య, మల్లేపల్లి సునీత పాల్గొన్నారు. అల్లందేవిచెర్వు గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి పద్మజారాణి పరిశీలించారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 1, 5, 7, 8 వార్డుల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, నోడల్ ఆఫీసర్ నాగలక్ష్మీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి, గౌళికార్ అరుణ, ముక్కెర్ల మల్లేషం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: 'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాళ్లగూడెం, కమతం గూడెం, బాహుపేట గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ నర్సింగరావు, ఏవో రాజేష్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దామెర, చింతలగూడెం, కాట్రేవుతోపాటు మున్సిపాలిటీ పరిధిలోని 01, 02, 03వ వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి , జిల్లా అటవీశాఖ అధికారి పద్మజా రాణి, ఆర్డీఓ జగన్నాథరావు, ఏసీపీ మొగి ల య్య, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, తహసీల్దా ర్ హరికృష్ణ, సీఐ దేవేందర్, ఎంపీడీఓ సందీప్ కుమార్, ఏఓ నాగరాజు, ట్రాన్స్‌కో ఏఈ సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మునీరాబాద్, బోయిన్‌పల్లి, బండకాడిపల్లి, మైసిరెడ్డి పల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రౌండ్ వాటర్ డీడీ, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీపీ చిముల సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, తహసీల్దారు శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, డీటీ రామానుజచార్యులు, ఏఎస్ఐ చంద్రమ్మ, సర్పంచ్‌లు హరిక,రమాదేవి రాంరెడ్డి, పుష్ప పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొదుగుకుంట, మోరిపిరాల, మోదుభావిగూడెం, సారగండ్ల గూడెం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ ఎండీ నిరంజన్, డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీఓ పద్మావతి, సర్పంచ్‌లు సామ తిరులమరెడ్డి,


భూదాన్‌పోచంపల్లి : దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, అధికారులు


చౌటుప్పల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

మామిడి లలిత, బబ్బూరి రమేష్, కల్వల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం , భీమనపల్లి గ్రామాలలో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్ మండల ప్రత్యేకాధికారి, చేనేత, జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి సర్పంచులు పర్నె రజిత మల్లారెడ్డి, కంటె రాములు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు, 2వవార్డు ముక్తాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమీషనర్ నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి వేణురెడ్డి, కృష్ణ, ఏఓ ఏజాజ్‌అలీఖాన్, సీఐ మహేష్, మేనేజర్ శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని బూర్జుబావి, పాచిల్ల, వంగాల, నూనెగూడెం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, ప్రజాప్రతినిధులు పందుల రేఖ, పాల అబ్బులు, తూనం రమేష్, తోటకూరి రాధిక, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు, ఎంపీడీఓ శ్రీనివాసులు, పీఆర్ ఏఈ దామోదర్ , ఏఆర్ఐ నరేష్, ట్రాన్స్‌కో ఏఈ శశిధర్ నాయక్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని మల్లగూడెం, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి ఏడీఏ అనూరాధ, యాదగిరిగుట్ట సీఐ సురేందర్ రెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీపీ బాలమణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, సర్పంచ్‌లు రాజు, లక్ష్మి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని మానాయి కుంట, గోవిందాపురం, వేల్దేవి, కొడంపేట గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ కిష్టయ్య, తహసీల్దార్ శేఖరి రావు , ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్‌లు ఇటికాల కుమారస్వామి, వేరోనికమ్మ , శ్రీకల, భద్రమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ప్రేమలత, ఏఓ అరుణకమారి, ఎస్ఐ భిక్షం , ఇటుకాల చిరంజీవి, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు అడ్వకేట్ యుగేందర్ పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ

భువనగిరిటౌన్ : కార్మికుల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉంటుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ ఘనవిజయం సాధించిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట బాణాసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, సామల శోభన్ బాబు, సామల భాస్కర్, నాయకులు ముంతాజ్ బేగం, చొప్పరి సత్తయ్య, వల్దస్ నర్సింహా, మూల పోచయ్య, కిష్టయ్య, జగన్, జిన్న కష్ణ, జహంగీర్, బొజ్జ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్టిక్ తైక్వాండో ఛాంపియన్‌షిప్–23 పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శికె శ్రీహరి , ఆర్గనైజింగ్ సభ్యులు శ్రీకాంత్, సైదులు, రవికుమార్, వినోద్, వెంకటేష్, కుమార్, బాలకృష్ణ, ప్రశాంత్, విశాల్, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన చుక్క రామయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సుశృత గ్రామీణ వైద్యుల సంఘం జిలా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, చుక్క నర్సింహ, గుగ్గిల్ల రామయ్య, జిట్ట నర్సయ్య, సోమయ్య, ముత్తయ్య, చుక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ సమావేశం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం, పట్టణ బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, మండల, పట్టణ సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, పాపట్ల నరహరి, రైతు బంధు జిల్లా మాజీ డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, నాయకులు గంజి సూర్యనారాయణ, అంకం నర్సింహ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో కిరాణ వ్యాపారి మాశెట్టి లక్ష్మీనారాయణ కూతురు, అల్లుడు అక్కెనపల్లి ప్రేమలత, శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం వారి మృతదేహాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, గౌరు శ్రీనివాస్, బయ్యని రాజు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య, బుస్సా శ్రీను, బుక్క శేఖర్, శ్రీనివాస్, అనంతుల వెంకటేశ్వర్లు, సోమ నరేందర్, ఎడ్ల శ్రీను, మహ్మద్ అలీ, సత్తయ్య, అవిశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

రాజాపేట : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పనుల ద్వారా గ్రామాల్లో నిర్మించిన డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు చెల్లించలేదని పలువురు సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ అధికారులకు పట్టడం లేదని వాటిని పరిరక్షించాల్సిన అధికారులు ఉదాసీనత చూపుతున్నారని చల్లూరు సర్పంచ్ వంచ వీరారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఆయా శాఖల అధికారులతో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అడ్డగూడూరు : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్ గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర అనిల్ మాట్లాడుతూ మోత్కూరు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెరిక రాకేష్, నవీన్, సుజిత్, ఆకాష్ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ సి.శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతారని తెలిపారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు


అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : పట్టణానికి వచ్చిన అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపును గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేష్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, కైరంకొండ వెంకటేశం, ఈరపాక నర్సింహ, పచ్చల జగన్‌మోహన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని కొండాపురం, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీనివాస్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాజాపేట : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, కేదారి, బొంత సుధాకర్, ఉప్పరి నరేష్, ఐరేని నవీన్, సురేందర్, పొట్టబత్తిని వెంకటేశం, చంద్రశేఖర్, బ్రహ్మం, భిక్షపతి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం పుట్టపాక, సర్వేల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.


యాదగిరిగుట్ట: కాంగ్రెస్ జెండా ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

వలిగొండ : మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాశం సతిరెడ్డి,బొల్ల లలిత శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, సతీష్, గరిసే రవి, కిష్టయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ శేఖరరెడ్డి, జన్నాయికోడె నగేష్, సిద్దులు, అనంతరెడ్డి, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, కౌన్సిలర్ రజితరాజు, శశికళ, వెంకటేశం, గౌరీశంకర్, పాండు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని అజింపేటలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బొమ్మగాని సైదులు, మల్లయ్య, సైదులు, నర్సిహ, స్వామి , వెంటకేష్, సత్యనారయణ, శ్రీను తదిరతులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, రాంపల్లి మహేష్ గౌడ్, రామిడి జంగారెడ్డి, బండ వెంకటేష్, సత్యనారయణ పాల్గొన్నారు.

మోత్కూరు: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు అవిలిమల్లు, అన్నెపు పద్మ, జయశ్రీ, ప్రమీల, నర్సింహ పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని నూనెగూడెం గ్రామంలో గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మలిపెద్ది నర్సిరెడ్డి, బండి ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, పరశురాములు, భీష్మాచారి పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ధనావత్ శంకర్‌నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ వనజ హన్మంత్ రెడ్డి, రాములు, చైతన్య రెడ్డి, నర్సింహులు, రాజారామ్ నాయక్, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, శ్యామ్‌గౌడ్, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, బాలకృష్ణ, సర్పంచ్ బాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనే దేశానికి శ్రీరామరక్ష

రామన్నపేట : కాంగ్రెస్‌పార్టీ పాలనే దేశానికి శ్రీరామరక్ష అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేటలో జరిగిన కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని జెండాను ఎగురవేశారు. వెల్లంకిలో పార్టీజెండాను ఎగురవేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎండీ జమీరొద్దీన్, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, శోభ, ప్రభాకర్, పూస బాలకిషన్, వెంకటరాజిరెడ్డి, రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.